REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

10-3-67 శుక్రవారం

మద్రాసులో
ఎక్కడ దిగుతారు?
విజయలాడ్జిలో
★★★
ప్రొప్రయిటరు
మీ మిత్రుడు
కె. లక్ష్మీనారాయణ.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 10

నేడే చూడండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో
"బెర్లిన్‌కా అపాయింట్
మెంట్ ఫార్ స్పయిస్
చూచితీరవలసిన అపరాధ
పరిశోధక చిత్రం.




## మంత్రివర్గ స్వరూపం- అసంతృప్తులు, నిరాశలు- స్వతంత్రులమీద ఆశలు

రాజకీయాల్లో జోస్యం చెప్పడం కష్టం. అనేక ఊహాతీతమైన సంఘటనలు రాజకీయాల్లో జరిగినంతగా ఇతర రంగాల్లో ఒక్క మృత్యువు విషయంలో తప్ప, జరగవేమో. బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం ప్రస్తుతరూపం దాల్చడంకూడా ఈ విధంగానే జరిగింది.

మార్చి 1 న ఏ. సి. సుబ్బారెడ్డిగారు పత్రికా విలేఖరులను పిలచి- పూర్వంనేను పార్టీనాయకత్వానికి పోటీ చేస్తానని చెప్పాను. ఇప్పుడు పోటీ చేయదలచుకో లేదు. బ్రహ్మానందరెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దేశంలో ఇప్పటి కాంగ్రెస్ పరిస్థితి దృష్ట్యా అవసరమని భావించి ఈ నిర్ణయానికి వచ్చాను-అని చెప్పారు. కారణమేమైనప్పటికీ, ఆయన నిర్ణయం అది.

మార్చి 2 నాటి పార్టీ సమావేశంలో సుబ్బారెడ్డిగారే బ్రహ్మానందరెడ్డిగారి పేరును ప్రతిపాదించారు. సభ్యులంతా ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిమ్మారెడ్డి ప్రభృతులు నాయకుని పట్ల సంపూర్ణ విశ్వాసంతో అందరూ ప్రవర్తించాలని ప్రసంగించారు. కాని బ్రహ్మానందరెడ్డిగారు మాత్రం తమ ప్రసంగంలో తన ఏకగ్రీవ ఎన్నికకు తోడ్పడిన నీలం సంజీవరెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. నాయకత్వానికి పోటీ జరగకూడదని సంజీవరెడ్డిగారు అంతకు క్రితమే ప్రకటించడమే కాక పోటీ పెట్టవద్దని ఏ. సి. ప్రభృతులకు సలహాకూడా

—కొరవ 7 వ పేజీలో

రాజకీయ వర్గాల వూహాగానాలు

# ఏ. సి. సుబ్బారెడ్డిగారు కడకు జనకాంగ్రెస్ సారథి అవుతారా ఏమి?

Wait and see— వేచిచూడండి – అన్నారు శ్రీ ఏ. సి., మంత్రివర్గ నిర్మాణం మీద వ్యాఖ్యానిస్తూ.

"287 మందిలో 95 మందికి ప్రాతినిధ్యంవహిస్తున్న మంత్రివర్గం. కొందరు స్వతంత్రులను కలుపుకుంటేగూడా 115, 120కి మించదుగదా!"–అంటుందినెల్లూరు లోని ఏ. సి. వర్గం 'వాణి'.

అటు ఏ. సి. వ్యాఖ్య, ఇటు వారి వాణి వివరణవెనుక రాజకీయ రహస్యమేదైనా దాగివుందా అని రాజకీయ పరిశీలకుల అనుమానం.

ముఖ్యమంత్రికావాలనుకున్నవాడువి సి. అలాంటివాడు మామూలు మంత్రి కూడా కాలేకపోయాడంటే, వారిలో ఎంత



ఆందోళన వుంటుందో, ఆవేదనవుంటుందో, అక్కసు వుంటుందో వూహించడం కష్టం కాదు. వారి హృదయం అగ్నిపర్వతంవలె సెగలు కక్కుతుంటుందని పరిశీలకుల వూహ. ఏ. సి. కి మంత్రిత్వం యివ్వటకు నిర్ణయమైందని, కాని తన అనుచరుల ఒత్తిడితో ముఖ్యమంత్రి మాటతప్పిపోయాడని అందరూ అనుకున్నారు; పత్రికలు కూడా వ్రాశాయి. కాని మేము సేకరించగలిగినదానినిబట్టి, ఏ. సి. కి మంత్రిత్వ మివ్వాలనే తలంపు బ్రహ్మానందరెడ్డిగారిలో అసలు కలిగిందా అనే సందేహం కలుగుతున్నది. ఏ సి కి మంత్రిత్వ వాగ్దానం జరగడంకాని, మాట తప్పిపోవడంగాని రెండూలేదని విషయజ్ఞులు చెప్తున్నారు. ఏ సి. కి మంత్రిత్వం యివ్వవద్దని చెప్పినవారు, ఒత్తిడి తెచ్చినవారు లేకపోలేదు. మరి, ఏ. సి.-ముఖ్యమంత్రి రెండుసార్లు యెందుకు కలుసుకున్నట్లు? సమోన్యుల ప్రాతినిధ్యం విషయంలో సంప్రతింపులు జరిగివుండవచ్చునంటారు. ఏ. సి. తమ వర్గానికి మూడుస్థానాలు కోరడమేకాక, ఆ ముగ్గురు తాము చెప్పినవారినే తీసుకోవాలని షరతు విధించాడని అంటున్నారు శాఖల విషయంలోకూడా ఇట్టి షరతులతోకూడిన బేరమే వుండినదంటున్నారు. వారి సంప్రతింపులు విఫలమైంది యిక్కడేనని, సమోన్యులకు ప్రాతినిధ్యం

—కొరవ 7వ పేజీలో

## కొత్త మంత్రులు : వారి శాఖలు

క్రొత్త మంత్రులు, వారి శాఖలు దిగువ ఇస్తున్నాము. వీరిలో మొదటి 8 మంది క్యాబినెట్ హోదాగలవారు; మిగిలిన ఆర్గురు స్టేట్ మంత్రులు.

★ **కాసు బ్రహ్మానంద రెడ్డి**
ముఖ్యమంత్రి; సాధారణ పాలన, ప్లానింగ్, భారీ పరిశ్రమలు, మేజర్ ఇరిగేషన్, హోం, రవాణా, ఆరోగ్యము-వైద్యము, వాక్ఫ్ (ముస్లిం మతాదాయ, ధర్మాదాయ సంస్థలు).

★ **డాక్టరు మర్రి చెన్నారెడ్డి**
ఆర్థిక విద్యాశాఖలు, వాణిజ్యపన్నులు, సహకార చక్కెర ఫ్యాక్టరీలు, ఎక్స్‌పోర్టుప్రమోషన్, చిన్న మొత్తాల పొదుపు.

★ **పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి**
వ్యవసాయం, పశుగణాభివృద్ధి.

★ **వల్లూరు బసవరాజు**
రివిన్యూ, సివిల్ సప్లయిలు – రేషనింగు.

★ **తోట రామస్వామి**
పంచాయతీరాజ్యం, మత్స్య పరిశ్రమ, ఆర్థిక గణాంక శాఖ (బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్).

★ **జె. వి. నరసింగరావు**
భవనాలు, రోడ్లు, ఓడరేవులు, పబ్లిక్ గార్డెన్స్, సిటీ వాటర్ వర్క్స్.

★ **తానేటి వీరరాఘవులు**
మద్యనిషేధం, ఎక్సైజు.

★ **కొండా లక్ష్మణ్**
కార్మిక, సమాచార, టూరిజం శాఖలు.

★ **పాములపర్తి వెంకటనరసింహారావు**
లా, లా కోర్టులు, జైళ్ళు, శాసనసభ, దేవాలయాలశాఖ.

★ **బచ్చు వీరన్నగురుమూర్తి**
పరిశ్రమలు.

★ **నలమోతు చెంచురామానాయుడు**
మునిసిపల్ పాలన, హౌసింగ్, అడవులు, గృహ వసతి కంట్రోలు, టవున్ ప్లానింగ్.

★ **కె. విజయభాస్కరరెడ్డి**
సహకారశాఖ.

★ **రుద్రరాజు రామలింగరాజు**
సాంఘిక సంక్షేమం, పునరావాసం.

★ **శీలం సిద్దారెడ్డి**
మధ్యతరగతి- మైనర్ ఇరిగేషన్.

ముఖ్యమంత్రి అధ్వర్యంలోవున్న కొన్ని శాఖలు, చెన్నారెడ్డికివ్వబడిన విద్యాశాఖ తర్వాత చేర్చుకోబోయేకొత్త మంత్రులకు బదలీచేయబడతాయని ముఖ్యమంత్రి చెప్పారు.

కావలి పార్లమెంటు నియోజకవర్గ

## ఓటర్లకు కృతజ్ఞత



కావలి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెసుఅభ్యర్థినైన నాకు అఖండ విజయం చేకూర్చిన ఓటర్లకు: ముఖ్యంగా అనూహితమైన మెజారిటీ నిచ్చి అభిమానించిన కనిగిరి, ఉదయగిరి నియోజక వర్గాల ప్రజలకు: నా విజయానికి నిర్విరామంగా కృషిచేసిన కార్యకర్తలకు: స్థానిక పెద్దలకు: శ్రేయోభిలాములకు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభి వందనములు సమర్పించు కొంటున్నాను. పార్లమెంటు సభ్యుడుగా నా మీద ప్రజ లుంచిన విశ్వాసానికి అర్హంగా నియోజకవర్గ శ్రేయోభివృద్ధికి శక్తివంచనలేకుండా పాటుబడగలనని మనవిజేయుచున్నాను.

–రేబాల దశరథరామరెడ్డి.

